www.vishalabharati.com
epaper:vishalabharati.com



TELANGANA POLITRICKS

# పొలిట్రిక్స్
2023-2024

విశాల భారతి
vishalabharathi Telugu Daily
బుధవారం, 13.09.2023 హైదరాబాద్
1.00 pm edition



# సోనియా రాకతో కేసీఆర్ పతనం!

## 'తెలంగాణ ఇచ్చిన దేవత' అస్త్రాన్ని సంధించనున్న టీ కాంగ్రెస్

- ఈ నెల 17న తుక్కుగూడ బహిరంగ సభలో మేనిఫెస్టో విడుదల
- ఫ్రీ గ్యారంటీ స్కీమ్స్ ప్రకటనతో ప్రజల్లోకి వెళ్లేందుకు వ్యూహాలు
- సోనియమ్మ రాకతో 'హస్తం' గ్రాఫ్ భారీగా పెరుగుతుందని అంచనా
- 'ఒక్క ఛాన్స్' అంటూ సోనియా పిలుపుతో మారనున్న సమీకరణాలు
- ప్రజల్లోకి కాంగ్రెస్ డిక్లరేషన్లు, ప్రత్యేక స్కీములను తీసుకెళ్లాలని ప్లాన్
- భారీ జన సమీకరణతోనే అధికార బీఆర్ఎస్ కుట్రలకు సమాధానం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా టీ కాంగ్రెస్ వ్యూహాలను రచిస్తూ ముందుకు వెళుతోంది. ఇప్పటికే ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు అన్నివర్గాల ప్రజలకు ప్రత్యేక డిక్లరేషన్లు ప్రకటించింది. కర్ణాటకలో మాదిరిగానే కొన్ని ముఖ్యమైన డిక్లరేషన్లను ప్రకటించి ప్రజల్లోకి వెళ్లాలని చూస్తోంది. దీనిపై టీ కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. సెప్టెంబర్ 17న సోనియా గాంధీ తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడలో నిర్వహించే బహిరంగ సభలో ప్రసగించనున్నారు. ఈ సందర్భంగా కొన్ని స్పెషల్ డిక్లరేషన్లను సోనియాతో ప్రకటించే విధంగా టీ కాంగ్రెస్ నేతలు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో సీడబ్ల్యూసీ సమావేశాలకు షెడ్యూల్ విడుదలైంది. ఈ సమయంలో సోనియా రాకతో తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ ను మరింత పెంచేందుకు కాంగ్రెస్ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్నికల్లో పలు అంశాలతోపాటు ఫ్రీ గ్యారంటీ స్కీమ్స్‌ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. అదే సమయంలో తెలంగాణను ఇచ్చిన తెలంగాణ దేవతగా సోనియా సెంటిమెంట్ అస్త్రాన్ని సంధించేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారు.

**ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ..**

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ సోనియా గాంధీ తెలంగాణ ప్రజలకు పిలుపు ఇవ్వనుంది. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోనూ ఆ సభలోనే ప్రకటించాలని ఇప్పటికే టీకాంగ్రెస్ నిర్ణయించింది. అందులో భాగంగా, తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17న సోనియా సభను ఏర్పాటు చేసి.. ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ ఆమెతో పిలుపును ఇప్పించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. దీని ద్వారా ప్రజల్లోకి కాంగ్రెస్ డిక్లరేషన్లను, ప్రత్యేక స్కీములను తీసుకెళ్లాలనే యోచనలో ఉంది.



**ఈసారి కాంగ్రెస్ పార్టీకి**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అయ్యాక 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్ అస్త్రం కేసీఆర్‌కు పని చేసింది. కానీ ఇప్పుడు ప్రభుత్వం పట్ల ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత, సోనియా పిలుపుతో ఆ అస్త్రం ఈ సారి కాంగ్రెస్ పార్టీకి వర్కవుట్ అవుతుందని ఆ పార్టీ అంచనా వేస్తోంది. ఈ సభలో ఎన్నికల మేనిఫెస్టోనూ ప్రకటించి క్షేత్రస్థాయి నుంచీ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని, పార్టీ మేనిఫెస్టోను ప్రతి గడపకూ చేరుస్తామని పార్టీ వర్గాలు సిద్ధమవుతున్నారు. అధికారంలో కొస్తే ఏమేం చేస్తామో ముందుగానే మేనిఫెస్టోలో ప్రకటించిన కర్ణాటక కాంగ్రెస్... వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి విజయం సాధించింది. ఇదే తరహాలో తెలంగాణలో టీకాంగ్రెస్ వరుస డిక్లరేషన్లతో దూసుకుపోతున్నది.

**తెలంగాణ తల్లిగా క్రేజ్**

తెలంగాణలో సోనియా గాంధీకి ఒక ఇమేజ్ ఉంది. తెలంగాణ తల్లిగా ఆమెకి క్రేజ్ ఉంది. సోనియా ఈ గ్యారంటీ కార్డును తెలంగాణ గడ్డపై ప్రకటిస్తే.. కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ విపరీతంగా పెరుగుతుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇక ఇదే వేదికపై సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే లతో పాటు నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సాక్షిగా 5 గ్యారంటీ పథకాలను ప్రకటించడం పార్టీ గ్రాఫ్ పెరగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆ పార్టీ నేతలు ఉత్సాహంగా ఉన్నారు. ఇప్పటికే పలు డిక్లరేషన్లు ప్రకటించిన తెలంగాణ కాంగ్రెస్ రానున్న రోజుల్లో మరిన్ని డిక్లరేషన్లు ప్రకటించనుంది. వరంగల్‌లో రైతు డిక్లరేషన్, ఇటీవల హైదరాబాద్‌లో చేసినా యూత్ డిక్లరేషన్ కాంగ్రెస్‌కి చాలా ప్లస్ పాయింట్ అయింది. చేవెళ్ల కేంద్రంగా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించారు. త్వరలోనే బీసీ డిక్లరేషన్, మహిళ డిక్లరేషన్ ప్రకటించి సెప్టెంబర్ 17న 5 గ్యారంటీ స్కీములను ప్రకటించేందుకు టీ కాంగ్రెస్ సిద్ధమయ్యింది. మేనిఫెస్టోలో 5 గ్యారంటీ స్కీములను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోంది. కేసీఆర్ సర్కార్ రైతుబంధు, రైతు బీమా.. ఇస్తూ మిగతా రైతులకు అందే పథకాలన్నీ తీసేసిందనీ.. కాంగ్రెస్ అధికారంలోకొస్తే ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించనుంది. తాము అధికారంలోకొస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెబుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని సోనియా ప్రకటించనున్నట్లు సమాచారం. వీటితో పాటు కరెంటు సంబంధించి కూడా 200 యూనిట్ల వరకు ఫ్రీగా ఇస్తే ఎలా ఉంటుందనే దానిపై కసరత్తు జరుగుతుందని సమాచారం. ఇలా పలు అంశాలతో ఐదు గ్యారంటీ స్కీమును ప్రకటించి.. ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ప్రజలను కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలని కాంగ్రెస్ వ్యూహాలను రచిస్తోంది.

## రాష్ట్రంలో కేసీఆర్ పాలనకు పతనం ఖాయం

కాంగ్రెస్ తుక్కుగూడ బహిరంగలో సోనియా పాల్గొనడం ద్వారా రాష్ట్రంలో కేసీఆర్ పాలన పతనం ఖాయమని ఆ పార్టీ నేతలకు భయం పట్టుకుందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఈ నెల 16న తాజ్‌కృష్ణ హోటల్‌లో సీడబ్ల్యూసీ సమావేశాలను నిర్వహిస్తున్నారు. అక్కడే కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇదే అంశాలను 17న జరిగే బహిరంగ సభలో సోనియా గాంధీ ఐదు గ్యారెంటీలను ప్రకటిస్తారని టీ కాంగ్రెస్ నేతలు చెప్పారు. ఖమ్మం సభకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆటంకాలు సృష్టించిందని, అయినా వాటన్నింటినీ దాటుకుని ఎట్లయితే వచ్చారో అట్లనే లక్షలాది మంది యువత, రైతులు, నిరుద్యోగులు విజయభేరి సభకు తరలివస్తారని కాంగ్రెస్ నేతలు ధీమాగా ఉన్నారు. అధికారి పార్టీ అవినీతి ప్రజలముందు పెట్టేందుకు, తెలంగాణ ప్రజల్లో తెలంగాణ ఇచ్చిన సెంటిమెంటును, కాంగ్రెస్ చేయబోయే పనులను సోనియా సభ ద్వారా ప్రజల్లోకి బలంగా టీ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

### సోనియమ్మకు స్వాగతం పలకడం ప్రతి ఒక్కరి బాధ్యత



తెలంగాణ కోసం యావత్ సకల జనుల పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలు చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ. అందుకే ఆ మహానాయకురాలికి స్వాగతం పలకడం ప్రతి ఒక్కరి బాధ్యత. విజయ భేరి సభను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలతో జిల్లా కాంగ్రెస్‌నేతలు సమన్వయం చేసుకోవాలి. సోనియా గాంధీ సెప్టెంబర్ 17న మీటింగ్‌లో '5 గ్యారెంటీ స్కీమ్'ల పథకాన్ని ప్రకటిస్తారు. 18న క్యాడర్ అంతా రాష్ట్రంలోని గడప గడపకు వెళ్లి ఈ పథకాల గురించి ప్రజలకు వివరించాలి. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో అవినీతికి కేరాఫ్‌గా మారిన కేసీఆర్‌ను ఓడించి తీరాలి. తరుచూ తెలంగాణ తెచ్చిన అని చెప్పకుంటూ.. ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్‌కు.. ఇచ్చిన మన కాంగ్రెస్‌సత్తా ఏందో చూపించాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గం లోని గ్రామ, గ్రామానికి వెళ్లి ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేద్దాం.

– కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ, పీసీసీ స్టార్‌క్యాంపెయినర్

### విజయభేరి సభను విజయవంతం చేయండి



సెప్టెంబర్ 17న హైదరాబాద్ తుక్కుగూడలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయ భేరి సభను విజయవంతం చేయాలి. పాలకుర్తి నియోజకవర్గంలోని లీడర్లు, క్యాడర్ గడప గడప నుంచి ప్రజలను కదలించాలి. నియోజకవర్గం నుంచి రికార్డు స్థాయిలో పదివేల మందికి పైగా తరలించి అధినేత్రి సోనియాగాంధీకి ఘన స్వాగతం పలకాలి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఇప్పటికే రైతు, ఎస్సీ, ఎస్టీ, డిక్లరేషన్ విడుదల చేసింది. అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం. ఎన్నికల శంఖారావ సభలో పాలకుర్తి సత్తా చాటి.. నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.

– హనుమాండ్ల, ఝాన్సీరెడ్డి, టీపీసీసీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి

### సోనియమ్మ సభకు జాతరలా తరలిరావాలి



తుక్కుగూడలో రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో జరిగే 'కాంగ్రెస్ విజయభేరి' సభకు ప్రజలు జాతరలా తరలిరావాలి. సభను సక్సెస్‌చేసేందుకు లీడర్లు, క్యాడర్ ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ప్రజలను కదిలించాలి. సభలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ సాకారం చేసిన మహా నాయకురాలు సోనియా గాంధీ పలు డిక్లరేషన్లు ప్రకటిస్తారు. ఇవి తెలంగాణ ప్రజల భవిష్యత్‌మార్చేందుకు పునాది రాళ్లు అవుతాయి. కాంగ్రెస్ హయాంలో ఒకటో తారీఖున పింఛన్లు వచ్చేవి. మళ్లీ అలాంటి పాలనను తెచ్చుకోవాలి.ఎవరెన్ని కుట్రలు చేసినా.. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- పామెన భీంభారత్, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్, చేవెళ్ల నియోజకవర్గ నేత

### తెలంగాణ ఉద్యమాన్ని ఆదరించిన దేవత సోనియా గాంధీ



దేశంలో పలు రాష్ట్రాల విభజన కోసం అనేక ఉద్యమాలు వచ్చినా.. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఆదరించింది. తెలంగాణ ఉద్యమం ఏ ఒక్కరి సొత్తు కాదు.. 4 కోట్ల ప్రజల హృదయాల నుంచి వచ్చిన శబ్దం. ఈ రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల బతుకులు బాగు పడతాయని ఆలోచించి ఎన్నో వ్యతిరేక శక్తులను ఎదుర్కొని ఇచ్చిన మాట మేరకు తెలంగాణ బిల్లును పార్లమెంట్ పెట్టించి రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన ఉక్కు మహిళ సోనియా గాంధీ. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ కు మద్దతు పలకావల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీకి ఈ రాష్ట్ర పాలన అందించి సోనియా గాంధీకి మద్దతు తెలిపేందుకు రాష్ట్ర ప్రజలు నిర్ణయం తీసుకోబోతున్నారు. సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత తథ్యమో మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ నాయకత్వంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అంతే తథ్యం.

– పట్లోళ్ల రఘువీర్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి